ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
సంగారెడ్డి
5
మెదక్
జిల్లాల వార్తలు
బుధవారం 4 డిసెంబరు 2024

సంగారెడ్డి కలెక్టరేట్‌లో పాత వాహనాలు పోగుబడుతున్నాయి. వివిధ శాఖలకు చెందిన పనికిరాని వాహనాలను అనేక సంవత్సరాలుగా ఇక్కడ వదిలేస్తున్నారు. ఎండకువానకు తుప్పుపట్టిన ఈ వాహనాలతో కలెక్టరేట్ ఆవరణ అంతా అపరిశుభ్రంగా మారింది. వర్షాకాలంలో విషకీటకాలు, పాములకు ఆవాసంగా మారుతున్నాయి. ఈ పాత వాహనాలకు వేలం నిర్వహిస్తే చెత్త తొలగిపోవడంతో పాటు ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుంది.

-సంగారెడ్డి జిల్లా స్టాఫ్ ఫొటోగ్రాఫర్ (ఆంధ్రజ్యోతి)

వాహన తుక్కు వదిలేది ఎన్నటికో?




అంబులెన్సులు వచ్చేశాయ్

సంగారెడ్డి జిల్లాకు కొత్త అంబులెన్స్‌లు వచ్చాయి. కంది, అమీన్‌పూర్, పుల్‌కల్, నాగల్‌గిద్ద, న్యాల్‌కల్, వట్‌పల్లి, హత్నూర మండలాలకు 108 వాహనాలు, కంగ్టి, సదాశివపేట, నారాయణఖేడ్ పీహెచ్‌సీలకు 102 వాహనాలను కేటాయించారు.

-సంగారెడ్డి అర్బన్ (ఆంధ్రజ్యోతి)



జిల్లాలో నేడు

న్యాస్ పరీక్ష

సంగారెడ్డి అర్బన్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను వెలికితీసేందుకు జాతీయ స్థాయిలో నిర్వహించే జాతీయ సాధన సర్వే (న్యాస్-నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే) నేడు జరగనున్నది. జిల్లావ్యాప్తంగా 101 ప్రభుత్వ పాఠశాలల్లో పరీక్ష నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఒక్కో పాఠశాలలో 3, 6, 9 తరగతుల విద్యార్థులు నాలుగు వేల మంది పరీక్ష రాయనున్నారు.

వాహనాల వేలం

సంగారెడ్డి క్రైం, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): సంగారెడ్డి పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయంలో నేడు వాహనాలను వేలం వేయనున్నట్టు ఎక్సైజ్ సీఐ ఎండీ నజీర్ పాషా ప్రకటనలో తెలిపారు. వివిధ కేసుల్లో పట్టుబడిన టాటా సఫారీ, కారు, యాక్టివాలను తుక్కు కింద వేలం వేయనున్నట్టు ఆయన వెల్లడించారు. ఆసక్తి గలవారు వేలంలో పాల్గొనాలని ఆయన కోరారు.

ప్రతీ నెల 10,000 క్వింటాళ్లు

బోర్డర్ క్రాస్..

జహీరాబాద్ డివిజన్‌లో జోరుగా రేషన్ బియ్యం దందా


దళారులు గ్రామాల్లో కొనుగోలుచేసి మోపెడ్లపై తరలిస్తున్న రేషన్ బియ్యం

- సరిహద్దులు దాటుతున్న రూ.1.50 కోట్ల విలువైన బియ్యం
- అధికారులకు తెలిసే అక్రమ వ్యాపారం!
- చేతులు తడిపితే సాఫీగా రవాణా
- కోపం వచ్చి పట్టుకుంటేనే దొంగ రవాణా బహిర్గతం
- జహీరాబాద్‌లో గల్లీగల్లీలో బియ్యం నిల్వలు
- వాణిజ్య పన్నులశాఖ చెక్‌పోస్టులను ఎత్తివేయడంతో ఇష్టారాజ్యం

8

అక్టోబరు మొదటివారంలో జహీరాబాద్ డివిజన్ మొగుడంపల్లి మండలంలోని చిరాగ్‌పల్లి సరిహద్దు చెక్‌పోస్టు వద్ద 250 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుబడింది. హైదరాబాద్ నుంచి మహారాష్ట్రకు తరలిస్తున్న బియ్యాన్ని సివిల్‌సప్లయ్ అధికారులు, పోలీసులు, చెక్‌పోస్టు సిబ్బంది మాటువేసి పట్టుకున్నారు. పట్టుకున్న బియ్యాన్ని దిగ్వాల్‌లో ఉన్న సివిల్‌సప్లయ్ గోదాంకు తరలించారు.

అక్టోబరు చివరి వారంలో కోహీర్ మండలంలో 10 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు, సివిల్ సప్లయ్ అధికారులు పట్టుకున్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో దళారులు ఇంటింటికి తిరిగి ఈ బియ్యాన్ని సేకరించారు. ఇక్కడి నుంచి రాష్ట్రం బయటకు తరలించే క్రమంలో అధికారులు, పోలీసులు మాటువేసి పట్టుకున్నారు.

నవంబరు రెండోవారంలో జహీరాబాద్ మీదుగా మహారాష్ట్రకు తరలిస్తున్న సుమారు 150 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అధికారులు, పోలీసులు జహీరాబాద్ పట్టణంలోని పస్తాపూర్ సమీపంలో రహదారిపై మాటువేసి పట్టుకున్నారు.

...ఇలా పనిగట్టుకుని పట్టుకున్నప్పుడే బియ్యం పట్టుబడుతున్నది. కానీ, ప్రతీరోజు వేల క్వింటాళ్ల బియ్యం గుట్టుచప్పుడు కాకుండా సరిహద్దులు దాటిపోతున్నది



మెదక్‌లో బాలికల ఉన్నత పాఠశాల ఎదుట ధర్నా చేస్తున్న కాంట్రాక్టర్లు, ఎస్‌ఎంసీ చైర్మన్లు

మన ఊరు- మన బడి బిల్లులివ్వరా

- ముందుకు సాగని పనులు
- ఏడాదిగా నిలిచిన నిధులు
- మెదక్ జిల్లాలో రూ.10 కోట్లు పెండింగ్
- బిల్లులు చెల్లించాలని మెదక్‌లో పాఠశాల ఎదుట కాంట్రాక్టర్లు, ఎస్‌ఎంసీ చైర్మన్ల ధర్నా
- ఏడుగురిపై కేసు నమోదు

7

ప్రభుత్వ పాఠశాల్లో సౌకర్యాల కల్పన కోసం గత ప్రభుత్వం 'మన ఊరు- మనబడి' కార్యక్రమాన్ని ప్రారంభించింది. దాతల సహకారం, ప్రభుత్వ భాగస్వామ్యంతో స్కూళ్లను అభివృద్ధి చేయాలనేది ఈ పథకం ముఖ్య ఉద్దేశం. మెదక్ జిల్లాలో తొలి విడతలో 180 ప్రాథమిక, 44 ప్రాథమికోన్నత, 89 ఉన్నత పాఠశాలల్లో రూ. 65.02 కోట్ల అంచనాలతో వివిధ పనులు చేశారు. కానీ, ఇప్పటివరకు రూ.23.44 కోట్ల నిధులు మాత్రమే మంజూరయ్యాయి. మిగిలిన బిల్లుల కోసం కాంట్రాక్టర్లు ఆందోళన బాటపట్టారు. మెదక్ పట్టణంలో ఓ పాఠశాల ఎదుట ధర్నా చేశారు. వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

ఒకే నంబరుతో

రెండు వాహనాలు!

- సంగారెడ్డి జిల్లాలో యథేచ్ఛగా ఇతర రాష్ట్రాల వాహనాల మాయ
- ఒకే నంబరుతో తిరుగుతున్నా పట్టించుకోని ఆర్టీఏ అధికారులు
- స్థానిక క్యాబ్‌లు, అద్దె వాహనాలకు తీవ్ర నష్టం
- సంగారెడ్డి ఆర్టీఏ కార్యాలయం ఎదుట ట్రావెల్ ఏజెన్సీల ఆందోళన

సంగారెడ్డి జిల్లాలో ఇతర రాష్ట్రాలకు చెందిన వాహనాలు యథేచ్ఛగా తిరుగుతున్నాయి. ఒకే నంబరుతో రెండు వాహనాలు తిరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. మహారాష్ట్ర రిజిస్ట్రేషన్ నంబర్ ఉన్న ఓన్ ప్లేట్ ఉన్న వాహనాలు ఒకేసారి రెండు మూడు వరకు అద్దెకు తిప్పుతున్నారు. అయినా ఆర్టీఏ అధికారులు గుర్తించకపోవడం గమనార్హం.

7



సంగారెడ్డిలో ఒకే నంబర్‌తో తిరుగుతున్న మహారాష్ట్రకు చెందిన అద్దె వాహనాలు


అక్కన్నపేటలో రైల్వేస్టేషన్ సిబ్బందితో లోకేష్ విష్ణోయ్

మేడ్చల్ టు ముత్కేడ్
రూ.2,300 కోట్లతో డబుల్ లైన్

- మనోహరాబాద్-కొత్తపల్లి మధ్య విద్యుత్ లైన్
- స్టేషన్లలో అధునాతన సౌకర్యాలు
- అక్కన్నపేట రైల్వేస్టేషన్‌పే తనిఖీ చేసిన డివిజనల్ రైల్వే మేనేజర్ లోకేష్ విష్ణోయ్

7

స్కూల్ బస్సు, ఆటో ఢీ..

- 30 మంది విద్యార్థులకు తప్పిన ప్రమాదం
- పాపన్నపేట మండలం ఎల్లాపూర్ వద్ద ఘటన

7


ప్రమాదంలో దెబ్బతిన్న స్కూల్‌బస్సు

అమీన్‌పూర్ పెద్దచెరువు
ముంపు సమస్య పరిష్కరిస్తాం

- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి హామీ
- వినతిపత్రం అందజేసిన ముంపు బాధితులు

8

డిజిటల్ అరెస్టు అంటూ
సైబర్ నేరగాళ్ల బెదిరింపులు

- పోలీసుల ప్రమేయంతో బయటపడిన వ్యక్తి

7

మనోహరాబాద్ కంపెనీలో
ఫుడ్‌సేఫ్టీ అధికారుల తనిఖీలు

- నాణ్యత లేని తిను బండరాలు స్వాధీనం

7


సంగారెడ్డిలో 2-కే రన్‌లో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ట్రైనీ కలెక్టర్ మనోజ్



మెదక్‌లో 2-కే రన్‌లో అదనపు కలెక్టర్ నగేష్, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ తదితరులు

ఉత్సాహంగా సీఎంకప్ 2-కే రన్

సంగారెడ్డి అర్బన్/మెదక్ మున్సిపాలిటీ, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మంగళవారం మెదక్, సంగారెడ్డి జిల్లా కేంద్రాల్లో సీఎంకప్ 2-కే రన్ ఉత్సాహంగా నిర్వహించారు. సంగారెడ్డిలోని ఐబీ వద్ద రన్‌ను సంగారెడ్డి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ జెండా ఊపి ప్రారంభించారు. అంబేడ్కర్ స్టేడియం వరకు కొనసాగిన రన్‌లో పెద్దసంఖ్యలో యువత, విద్యార్థులు, అధికారలుఆ, ప్రజలు పాల్గొన్నారు. మెదక్ బాలుర జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణం నుంచి రాందాస్ చౌరస్తా వరకు కొనసాగిన 2-కే రన్‌ను మెదక్ అదనపు కలెక్టర్ నగేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ప్రజాపాలన విజయోత్సవాలు విజయవంతంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజా ఉత్సవాల్లో భాగంగా సీఎం కప్ క్రీడలను నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. ఈ నెల 7, 8 తేదీల్లో గ్రామస్థాయిలో, 10, 11, 12 తేదీల్లో మండలస్థాయి, 16 నుంచి 21 వరకు జిల్లాస్థాయిలో వివిధ క్రీడా అంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీల్లో పెద్దసంఖ్యలో క్రీడాకారులు పాల్గొనాలని కోరారు. జిల్లా క్రీడాకారులు రాష్ట్ర, జాతీయస్థాయిలోనూ పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రజలలో సామూహిక ఉత్తేజాన్ని కలిగించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయన్నారు. సంగారెడ్డిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్డీవో రవీందర్‌రెడ్డి, డీవైఎస్‌వో ఖాసీంబేగ్, తహసీల్దార్ దేవదాస్, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌చౌహాన్, జేఏసీ చైర్మన్ జావిద్‌అలీ తదితరులు పాల్గొన్నారు. మెదక్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి దామోదర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, మైనార్టీ సంక్షేమ అధికారి జమ్లనాయక్, ఎస్సీ సంక్షేమ అధికారి శశికళ, క్రీడాకారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

హై వోల్టేజ్‌తో గృహోపకరణాలు దగ్ధం

శివ్వంపేట, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ హై వోల్టేజ్ సప్లై కావడంతో పలు ఇళ్లలో టీవీలు, ఫ్రిజ్జులు కాలిపోయిన సంఘటన మంగళవారం గోమారంలో చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని గోమారం గ్రామంలో ఉదయం హై వోల్టేజ్ విద్యుత్ సరఫరా కావడంతో పెద్దపట్లోరి చంద్రారెడ్డి, పంది ముక్కుల నర్సింలు గౌడ్, లత నర్సింగరావు, పి. వెంకట్ రెడ్డి ఇళ్లతో పాటు మరికొందరి ఇళ్లల్లో ఫ్రిడ్జ్ పాడైపోయాయని బాధితులు తెలిపారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

● 11 మందిపై కేసు.. రూ.1.04 నగదు స్వాధీనం

జగదేవ్‌పూర్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్, జగదేవ్‌పూర్ పోలీసులు దాడి చేసి 11 మందిపై కేసు నమోదు చేసినట్లు జగదేవ్‌పూర్ ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు. జగదేవ్‌పూర్ మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు సోమవారం జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు, జగదేవ్‌పూర్ ఎస్ఐ చంద్రమోహన్ సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడి చేశారు. మొత్తం 11 మంది ఉండగా ఎనిమిది మందిని అదుపులోకి తీసుకోగా, మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు తెలిపారు. వారి నుంచి 1.04 లక్షల నగదు, తొమ్మిది సెల్‌ఫోన్‌లు, రెండు కార్లు, బైక్ స్వాధీనం చేసుకున్నామని ఎస్సై చంద్రమోహన్ తెలిపారు.













విద్యావ్యవస్థను గాలికొదిలేసిన ప్రభుత్వం

● బీఆర్‌ఎస్వీ నాయకులు

చేర్యాల, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): విద్యావ్యవస్థను ప్రభుత్వం గాలికొదిలేసిందని, గురుకుల పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లల్లో సమస్యలు విలయతాండవం చేస్తున్నా పట్టించుకోకపోవడం తగదని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలుయాదవ్ ఆరోపించారు. కొమురవెల్లి గ్రామశివారులోని కస్తూర్బా పాఠశాలను మంగళవారం బీఆర్‌ఎస్వీ బృందం సభ్యులు సందర్శించి విద్యార్థుల సమస్యలు అడిగితెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజాపాలన చేస్తున్నామని గొప్పలు చెబుతున్న సీఎం రేవంత్‌రెడ్డి విద్యాశాఖకు మంత్రిని నియమించకపోవడం విద్యావ్యవస్థపై ఉన్న అవగాహనకు నిదర్శనమన్నారు.

● బెజ్జంకి: సమస్యలకు నిలయంగా సంక్షేమ హాస్టళ్లు మారాయని, సంక్షేమ హాస్టళ్లపై సర్కారు చిన్నచూపు చూస్తుందని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఆవాల హరిబాబు అన్నారు. బీఆర్‌ఎస్వీ ఆధ్వర్యంలో చేపట్టిన గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, కేజీబీవీ బీఆర్‌ఎస్వీ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి హరిబాబు మాట్లాడుతూ.. ప్రభుత్వం గురుకుల సంక్షేమ హాస్టళ్లను పట్టించుకోకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్వీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు బిగ్గల్లా దుర్గసుదర్శన్, సదిగౌడ్, హరీశ్ వర్మ, భూపతి రాజు, సురేష్ పాల్గొన్నారు.


చేర్యాల: విద్యార్థుల సమస్యలు తెలుసుకుంటున్న బీఆర్‌ఎస్వీ నాయకులు

మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల తనిఖీ

సిద్దిపేట కల్చరల్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): సిద్దిపేటలోని మైనార్టీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాలను అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ మంగళవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లోని భోజనశాలను పరిశీలించారు. వసతులు, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు.


విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న అదనపు కలెక్టర్ చేస్తున్న అబ్దుల్ హమీద్

● చేర్యాల: చేర్యాల పట్టణంలోని కస్తూర్బా పాఠశాల, మండలంలోని ముస్త్యాల ఆదర్శ పాఠశాలతో పాటు భవిత సెంటర్‌ను సిద్దిపేట జిల్లా విద్యాశాఖాధికారి శ్రీనివాస్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన తయారీకి వినియోగించే కూరగాయలు, నిత్యావసర సరుకులు, బియ్యం నాణ్యతను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం భవిత సెంటర్‌ను సందర్శించి అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంఈవో కిష్టయ్య సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ సమస్యలను పరిష్కరించండి

● సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశావర్కర్ల ఆందోళన


జహీరాబాద్: క్లస్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న ఆశావర్కర్లు

జహీరాబాద్/మునిపల్లి/మనూరు/శివ్వంపేట, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): ఆశావర్కర్లు గతంలో సర్వేచేసిన పెండింగ్ డబ్బులను వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు మైపాల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు జహీరాబాద్ పట్టణంలోని క్లస్టర్ కార్యాలయం ఎదుట ఆశార్కర్లు తమ డిమాండ్ల సాధన కోసం మంగళవారం ఆందోళన చేపట్టారు. ఆశావర్కర్లకు పనిభారం మోపడం సరికాదన్నారు. అనంతరం సీహెచ్‌వో రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. మునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆసుపత్రి ఎదుట ఆశావర్కర్లు నిర్వహించిన నిరసన కార్యక్రమంలో సీఐటీయూ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఆశావర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పిన కనీస వేతనం రూ.18వేలు తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశావర్కర్ల బకాయిపడిన పెండింగ్ డబ్బును వెంటనే చెల్లించాలని మనూర్ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్‌కు సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశావర్కర్లు వినతిపత్రం అందజేశారు. మెదక్ జిల్లా శివ్వంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పీహెచ్‌ఎస్‌ఎం మల్లీశ్వరికి వినతి పత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మహేందర్ మాట్లాడుతూ పెండింగ్ డబ్బులను చెల్లించిన తర్వాతే కొత్త సర్వే చేపట్టాలన్నారు.

కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతాం

● బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డంశ్రీనివాస్

నర్సాపూర్/ జిన్నారం, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పాలనలో వైఫల్యాలను గ్రామగ్రామాన ఎండగడుతామని బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డంశ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం నర్సాపూర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించిన అనంతరం సాయికృష్ణగార్డెన్‌లో నియోజకవర్గ స్థాయి సమావేశం రాష్ట్ర నిర్వహించారు. సమావేశంలో గడ్డంశ్రీనివాస్ మాట్లాడుతూ అమలు కాని హామీలను ఇచ్చి వాటిని నెరవేర్చకుండా కాలం వెళ్లదీస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గ్రామగ్రామాన ఎండగడుతూ వచ్చే స్థానిక ఎన్నికలలో ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పి బీజేపీ సత్తా చాటుతామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళీధర్‌యాదవ్‌తో పాటుజిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్, అసెంబ్లీ కన్వీనర్ రమణారావు, నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా జిన్నారంలో రాష్ట్ర ప్రభుత్వ ఏడాది పాలన వైఫల్యాలపై బీజేపీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. పార్టీ మండల, జిల్లా నాయకులు జగన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, నర్సింగ్‌రావు, రాజిరెడ్డిల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. గ్యారంటీల అమలు, ప్రభుత్వ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి, పేదలకు ఇంటి స్థలాల పట్టాలు అందజేయాలని బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో ఆందోళన జరిపారు.


నర్సాపూర్‌లో బైక్‌ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

పాముకాటుతో మహిళ మృతి

సిద్దిపేట క్రైం, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : పాముకాటుతో మహిళ మృతి చెందిన సంఘటన సిద్దిపేట పట్టణంలోనీ నర్సాపూర్ లో మంగళవారం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నర్సాపూర్ కాలనీకి చెందిన న్యాయని బాలమణి (42) సోమవారం మధ్యాహ్నం ఇంటిముందు నిద్రపోయింది. ఈ క్రమంలో పక్కన ఉన్న చెట్ల పొదల నుండి పాము వచ్చి కాటేసింది. కుటుంబ సభ్యులు బాలమణి ఎంత లేపిన లేపకపోవడంతో పాము కరిచిందని గుర్తించి వెంటనే సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందింది. మృతురాలి భర్త యాదగిరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

● కిసాన్ సంఘ్ డివిజన్ ఇన్‌చార్జి కవ్వ వేణుగోపాల్‌రెడ్డి

హుస్నాబాద్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కిసాన్ సంఘ్ డివిజన్ ఇన్‌చార్జి కవ్వ వేణుగోపాల్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. అధికారులు కొనుగోళ్లలో జాప్యం చేస్తున్నారని ఆరోపించారు.

సీఎం కప్ పోటీలకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

మద్దూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): సీఎం కప్ పోటీలకు ఆసక్తి గల యువత సెక్రటరీల వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉంటుందని మండల ప్రత్యేకాధికారి రాధిక తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల స్థాయిలో పంచాయతీ సెక్రటరీలతో నిర్వహించిన కో ఆర్డినేషన్ సమావేశంలో ఆమె మాట్లాడారు. అండర్ 14 అండర్ 18తో పాటు 18 సంవత్సరాలు పైబడిన వారు గ్రామ స్థాయిలో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఈ నెల 7, 8 తేదిల్లో గ్రామస్థాయిలో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలను నిర్వహిస్తారని, గెలుపొందిన వారికి మండల స్థాయిలో ఈ నెల 10, 11, 12 వ తేదిల్లో నిర్వహిస్తారని తెలిపారు. మండల స్థాయిలో గెలుపొందిన వారిని జిల్లా స్థాయికి పంపిస్తారని వీరు జిల్లాస్థాయిలో 16 నుంచి 21 వరకు పాల్గొనాల్సి ఉంటుందన్నారు.

క్రైం కార్నర్

అప్పుల బాధతో కార్మికుడి ఆత్మహత్య


వెంకటయ్య(ఫైల్)

దుబ్బాక, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): అప్పులబాధ తాళలేక భవన నిర్మాణ కార్మికుడు ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలు ఇలా ఉన్నాయి. దుబ్బాక పట్టణానికి చెందిన బండి వెంకటయ్య(65) కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో రూ.5లక్షల వరకు అప్పులు చేశాడు. వీటిని ఎలా తీర్చాలో తెలియక మంగళవారం ఇంటి వద్ద రేకుల షెడ్డులోని ఇనుపపైపునకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతుడికి ముగ్గురు కూతుర్లు, కొడుకు ఉన్నారు.

సిద్దిపేటలో మరొకరు..


శంకర్(ఫైల్)

సిద్దిపేట క్రైం, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : సిద్దిపేట పట్టణంలోని శ్రీనగర్ కాలనీకి చెందిన మోతుకు శంకర్ (30) ఎలక్ట్రిషన్ కూలీగా జీవనం సాగిస్తున్నాడు. కుటుంబ పోషణ కోసం అప్పులు చేశాడు. వీటిని ఎలా తీర్చాలో తెలియక సోమవారం రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న వన్ టౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హత్యకు గురైన మహిళ వివరాలు లభ్యం


లలిత (ఫైల్)

హత్నూర, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): హత్నూర మండల పరిధిలోని నస్తీపూర్ గ్రామ శివరులో ఈ నెల 1న హత్యకు గురైన మహిళ వివరాలను పోలీసులు గుర్తించారు. మృతురాలు పుల్కల్ మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన గొల్ల లలిత (50)గా గుర్తించారు. ఆమె ఇంటి నుంచి బయలుదేరి సంగారెడ్డి బస్టాండులో ఆర్టీసీ బస్సు ఎక్కినట్లు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలినట్లు సమాచారం. హంతకుల కోసం పలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుభాష్ తెలిపారు.

బైకుతో డివైడర్‌ను ఢీకొని ఒకరి మృతి

పుల్‌కల్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): చౌటకూర్ మండలం శివంపేట గ్రామ సమీపంలో మంగళవారం ద్విచక్రవాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టిన ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. రేగోడ్ మండలం జగిర్యాల గ్రామానికి చెందిన బేగరి లింగయ్య (40) టీఎస్07 జీఆర్6792 గల లూనాపై సంగారెడ్డికి ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో శివంపేట సమీపంలో సంగారెడ్డి-నాందేడ్, అకోలా 161వ నంబరు జాతీయ రహదారి పై ఓవర్‌పై వాహనం అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో లింగయ్య కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పుల్కల్ ఎస్ఐ క్రాంతికుమార్ పాటిల్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

కారు బోల్తాపడి ...

కోహీర్, డిసెంబరు 3:(ఆంధ్రజ్యోతి) కారు అదుపుతప్పి బోల్తా పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని చింతల గట్టు గ్రామ శివారులో సోమవారం రాత్రి జరిగింది. కోహీర్ ఎస్ఐ గోపతి సతీష్ కథనం ప్రకారం పటాన్‌చెరు మండలం పాటి గ్రామానికి చెందిన సామ అశోక్ (51) తన స్నేహితులతో కలిసి కారులో జహీరాబాద్ నుంచి పటాన్‌చెరు వైపు వెళ్తుండగా కోహీర్ మండలంలోని చింతల ఘట్టు గ్రామ శివారులోని 65వ జాతీయ రహదారిపై కారు అదుపుతప్పి రోడ్డుకు మరోవైపు రావడంతో ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టింది. దీంతో కారు బోల్తాపడి అందులో ఉన్న సామ అశోక్ అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. కారులోని మరో వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ సతీష్ వివరించారు.

ప్రమాదవశాత్తు జారి పడి..

హవేళిఘణపూర్, డిసెంబరు3:(ఆంధ్రజ్యోతి); చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని ఔరంగాబాద్‌లో మంగళవారం చోటు చేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం అవుసులపల్లి గ్రామానికి చెందిన సున్నం ఏషయ్య(46) చేపలు పట్టుకుని జీవించేవాడు. మంగళవారం ఔరంగాబాద్ శివారులోని చెరువులో చేపలు పట్టేందుకు వెళ్ల ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడి స్పృహ కోల్పోయాడు. సహచరులు ఆటోలో మెదక్ ప్రభుత్వాసుపత్రికి తరలించేసరికే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ రాజు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

మేడ్చల్ టు ముత్కేడ్

● రూ.2,300 కోట్లతో రైల్వే డబుల్ లైన్

● హైదరాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ లోకేష్ విష్ణోయ్



అక్కన్నపేట రైల్వే స్టేషన్ ప్లాట్ ఫామ్‌ను పరిశీలిస్తున్న అధికారులు

రామయంపేట, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : మేడ్చల్ నుంచి ముత్కేడ్ వరకు రూ.2300 కోట్లతో రైల్వే డబుల్ లైన్ చేపడుతున్నట్లు హైదరాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ లోకేష్ విష్ణోయ్ తెలిపారు. మంగళవారం ఆయనతో పాటు ఆరుగురు అధికారుల బృందం మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేట రైల్వే స్టేషన్‌ను సందర్శించి ప్లాట్‌ఫామ్, ఇతర సదుపాయాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొత్తగా ఏర్పడ్డ మనోహరాబాద్ - కొత్తపల్లి వరకు నూతన విద్యుద్దీకరణ జరుగుతుందన్నారు. దీంతో ఇకముందు ఎలక్ట్రిక్ ఇంజన్లతో రైళ్లు ఫాస్ట్‌గా వెళ్లడంతో ప్రయాణికులకు సమయం ఆదా అవుతుందన్నారు. అలాగే అన్ని రైల్వే స్టేషన్లలోనూ అధునాతన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

● నాణ్యత లేని తిను బండరాలు స్వాధీనం



నాణ్యతలేని తినుబండారాలను చూపుతున్న అధికారులు

మనోహరాబాద్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : మనోహరాబాద్ మండలం కాళ్లకల్ గ్రామ శివారులోని ఓ తినుబండారాల తయారీ పరిశ్రమలో రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ, టాస్క్ ఫోర్స్ అధికారులు మంగళవారం తనిఖీలు చేశారు. జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జ్యోతిర్మయి, టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఎస్ఐ రోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ తనిఖీలలో పలు నాణ్యత లేని తినుబండారాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా జ్యోతిర్మయి మాట్లాడుతూ మార్కెట్‌లో అమ్మకానికి సిద్ధంగా ఉన్న సుమారు రూ.2.13లక్షలు విలువ చేసే నాణ్యత లేని, కల్తీ తినుబండారాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఆహారంలో రంగుల కోసం ప్రమాదకరమైన అజినోమోటో ఉప్పును వాడుతున్నారన్నారు. హానికరమైన మాసాలా పోడులను ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఆహార నమూనాలను ప్రయోగశాలకు పంపించామన్నారు. చట్టానికి విరుద్ధంగా కొనసాగిస్తున్న ఈ పరిశ్రమకు నోటీసులు కూడా అందజేశామన్నారు. కార్యక్రమంలో అధికారులు స్వాతి, శ్రీషిక తదితరులు పాల్గొన్నారు

స్కూల్ బస్సు, ఆటో ఢీ

●విద్యార్థులకు తప్పిన పెను ప్రమాదం



ఎల్లాపూర్ వంతెనపై ఢీకొన్న స్కూల్ బస్సు, ఆటో

పాపన్నపేట, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఓ ప్రైవేటు పాఠశాల బస్సు ట్రాలీ ఆటో ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో విద్యార్థులకు పెను ప్రమాదం తప్పింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మెదక్ పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాలకు చెందిన బస్సు 30 మంది విద్యార్థులతో పాపన్నపేట వైపు వస్తుంది. అదే సమయంలో ఎల్లాపూర్ నుంచి ఫోర్‌వీలర్ ఆటో మెదక్ వైపునకు వెళ్తుండగా ఎల్లాపూర్ గ్రామ శివారులోని మంజీరా నది వంతెన వద్దకు రాగానే ఆటో ముందర టైరు పగిలి అదుపు తప్పి ఎదురుగా వస్తున్న పాఠశాల బస్సును ఢీకొట్టింది. ప్రమాదాన్ని పసిగట్టి వెంటనే బ్రేకు వేయడంతో బస్సు డ్రైవర్ శంకర్‌గౌడ్‌తో పాటు ఆటో డ్రైవర్ సాయిలుకు తీవ్ర గాయాలుకాగా, కొంత మందిరికి స్వలప్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్‌రెడ్డి, పాపన్నపేట ఏఎస్ఐ సంగయ్య సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను 108 వాహనంలో జిల్లా ఆసుపత్రికి తరలించారు. తృటిలో పెను ప్రమాదం తప్పడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.



ఆర్టీఏ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న ట్రావెల్ ఏజెన్సీ నిర్వాహకులు, ఏఐటీయూసీ నాయకులు



మహారాష్ట్ర వాహనాన్ని అడ్డుకున్న స్థానికులు

ఒకే నంబరుతో రెండు వాహనాలు!

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మహారాష్ట్రకు చెందిన ఒకే నంబరు(ఎంహెచ్ 23 వై 2771)తో రెండు వాహనాలు తిరుగుతున్నాయి. ఓన్ ప్లేట్ కలిగిన ఈ వాహనాలను నియంత్రించడంలో ఆర్టీఏ అధికారులు విఫలమయ్యారని ట్రావెల్ ఏజెన్సీ నిర్వాహకులు విమర్శిస్తున్నారు. వెంటనే ఆ వాహనాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.

సంగారెడ్డి జిల్లాలో యథేచ్ఛగా ఇతర రాష్ట్రాల వాహనాల మాయ

ఒకే నంబరుతో తిరుగుతున్నా పట్టించుకోని ఆర్టీఏ అధికారులు

స్థానిక క్యాబ్‌లు, అద్దె వాహనాలకు తీవ్ర నష్టం

సంగారెడ్డి ఆర్టీఏ కార్యాలయం ఎదుట ట్రావెల్ ఏజెన్సీల ఆందోళన

కంది, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఇతర రాష్ట్రాలకు చెందిన వాహనాలు యథేచ్ఛగా తిరుగుతున్నా ఆర్టీఏ అధికారులు పట్టించుకోవడం లేదని ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఎం.డి.మహబూబ్ ఆరోపించారు. ఒకే నంబరుతో రెండు వాహనాలు తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. కందిలోని ఆర్టీఏ కార్యాలయం ఎదుట మంగళవారం మహారాష్ట్ర ట్రావెల్ ఏజెన్సీకి చెందిన ఒక వాహనాన్ని అడ్డుకున్నారు. అనంతరం ఆర్టీఏ కార్యాలయం ఎదుట సంగారెడ్డికి చెందిన ట్రావెల్స్ ఏజెన్సీల నిర్వాహకులు ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మహబూబ్ మాట్లాడుతూ మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన సొంత నంబరు గల వాహనాలను తెలంగాణాలో అనుమతించకూడదన్నారు. పలువురు రాజకీయ నాయకుల అండదండలతోనే ఈ దందా కొనసాగుతుందని ఆరోపించారు. వీరికి ఆర్టీఏ అధికారులు వత్తాసు పలుకుతున్నారన్నారు. ఇతర రాష్ట్రాలవారు ఎలాంటి పన్ను కట్టకుండా తెలంగాణాలో నడిపిస్తున్నారని, దీంతో పన్నులు చెల్లించి నడుపుతున్న స్థానిక వాహనదారులు గిరాకీలు లేక నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీఏ అధికారులు పర్యవేక్షణ కొరవడడంతో సెలవు దినాలు, రాత్రి సమయాలలో స్కూల్, కాలేజ్ బస్సులు అద్దెకిస్తూ ఇక్కడి ట్రావెల్ ఏజెన్సీ నిర్వాహకుల పొట్ట కొడుతున్నారన్నారు. వెంటనే ఇతర రాష్ట్రాల ఓన్ ప్లేట్ వానాలను తెలంగాణ రాష్ట్రంలో తిరగకుండా, స్కూల్, కాలేజీ బస్సులను అద్దెలకు ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల జిల్లా వ్యాప్తంగా డ్రైవర్లతో కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ట్రావెల్ ఏజెన్సీ నిర్వాహకులు ఎండీ జుబేర్, నాయకులు ముక్రమ్, ఆశిరెడ్డి, బాబన్న, అశోక్, ఖదీర్, పటేల్, దాస్ వెంకట్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పట్టాలను తిరిగి గిరిజనులకే ఇవ్వాలి

●కలెక్టర్‌కు వినతి

రామచంద్రాపురం, డిసెంబరు 3 : సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం పరిధిలోని వెలిమెలతండా శివారులోని 450 ఎకరాల్లో 1954వ సంవత్సరం నుంచి కొందరు గిరిజనులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. 1979లో వీరికి 38-ఈ పట్టాలను అప్పటి ప్రభుత్వం జారీచేసింది. ఈ భూములు లాక్కోవాలని భావించిన కొందరు భూస్వాములు బ్యాంకు రుణాలు, పంటరుణాలు, అప్పులు ఇస్తున్నామంటూ గిరిజనుల నుంచి సంతకాలు తీసుకుని సదరు పట్టాలను లాక్కున్నారు. దీన్ని గుర్తించిన వెలిమెల మాజీ సర్పంచ్ రాజ్యం మహిపాల్‌గౌడ్ బాధితులకు న్యాయం చేసే విధంగా కృషి చేస్తున్నారు. ఈ విషయాన్ని పలుమార్లు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మంగళవారం కూడా సంగారెడ్డి కలెక్టర్ క్రాంతి వల్లూరుని కలిసి ఈ సమస్య వివరించారు. బాధిత గిరిజనులకు తిరిగి భూ పట్టాలను ఇప్పించాలని విన్నవించారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ఇథనాల్ ఫ్యాక్టరీతో భవిష్యత్తులో అనర్థాలు

● అఖిలపక్షం నాయకులు

బెజ్జంకి, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల, నరసింహులపల్లి గ్రామ శివారులో నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీతో భవిష్యత్తులో అనర్థాలు తప్పవని అఖిలపక్షం నాయకులు అన్నారు. ఇథనాల్ ఫ్యాక్టరీని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో సీపీఎం, సీపీఐ, బీఆర్ఎస్, బీజేపీ, బీఎస్పీ పార్టీల ఆధ్వర్యంలో మంగళవారం అఖిలపక్షం నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ.. గ్రామసభలు నిర్వహించకుండా దొడ్డి దారిన ఫ్యాక్టరీ నిర్మాణానికి అనుమతులు పొందారని ఆరోపించారు. నిర్మల్ జిల్లా దిలావర్పూర్‌లో ఇథనాల్ ఫ్యాక్టరీని ప్రభుత్వం రద్దు చేసిందని, ఇక్కడి ఫ్యాక్టరీని కూడా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల అన్ని పార్టీల ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి పర్యటనలు చేసి ఫ్యాక్టరీ రద్దయ్యేంతవరకు ప్రజలతో కలిసి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

కక్షిదారులకు అవగాహన కల్పించాలి

● జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి

సిద్దిపేట క్రైం, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 14వ తేదీన జిల్లాలో జాతీయ లోక్ అదాలత్ ఉంటుందని, కక్షిదారులకు అవగాహన కల్పించి రాజీపడే కేసులను పరిష్కరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి న్యాయవాదులకు సూచించారు. సిద్దిపేట కోర్టులో బార్ అసోసియేషన్ న్యాయవాదులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో క్రిమినల్, సివిల్, ఎక్సైజ్ కేసులు, మోటార్ వాహనాల కేసులు అధిక మొత్తంలో పెండింగ్‌లో ఉన్నాయని, ఈనెల 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో సివిల్ చెక్ బౌన్స్, మోటార్ వాహనాల కేసులలో రాజీ కుదిర్చి, అధిక మొత్తంలో కేసులు రాజీ పడేలా చూడాలని న్యాయవాదులకు సూచించారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రెటరీ స్వాతిరెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జనార్థన్‌రెడ్డి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా జడ్జి సాయిరమాదేవి

మన ఊరు- మన బడి బిల్లులివ్వరా!

● ముందుకు సాగని పనులు
● ఏడాదిగా నిలిచిన నిధులు
● మెదక్ జిల్లాలో రూ.10 కోట్లు పెండింగ్
● బిల్లులు చెల్లించాలని కాంట్రాక్టర్లు, ఎస్ఎంసీ చైర్మన్ల ధర్నా
● ఏడుగురిపై కేసు నమోదు

మెదక్ అర్బన్, డిసెంబరు3(ఆంధ్రజ్యోతి): కార్పొరేట్ స్థాయి విద్య, సౌకర్యాలను కల్పించాలనే సంకల్పంతో గత సర్కార్ అమలు చేసిన 'మన ఊరు- మన బడి' పనులు ఆగిపోయాయి. దాంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్టర్లు పనులు చేసేందుకు ముందుకు రావడం లేదు. ఈ కార్యక్రమం కింద మెదక్ జిల్లాలో తొలి విడతలో 180 ప్రాథమిక, 44 ప్రాథమికోన్నత, 89 ఉన్నత పాఠశాలలను ఎంపిక చేశారు. బడుల్లో పనులు చేపట్టేందుకు రూ.65.02 కోట్లతో అంచనాలు రూపొందించారు. పనుల పురోగతి ఆధారంగా నిధులు విడుదల చేయాలని నిర్ధేశించారు. 312 పాఠశాలల్లో పనులు ప్రారంభించారు. ఎంపిక చేసిన బడుల్లో అదనపు గదులు, మూత్రశాలలు, విద్యుత్ సరఫరా, వంట గది, తాగునీటి వసతి, ఫర్నీచర్, రంగులు, మరమ్మతులు, ఉన్నత పాఠశాలల్లో డైనింగ్ హాల్స్, డిజిటల్ తరగతుల నిర్వహణకు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు రూ.23.44 కోట్ల నిధులు మాత్రమే మంజూరయ్యాయి. ఇంకా బిల్లులు పెండింగ్‌లో ఉండడంతో కాంట్రాక్టర్లు పనులు నిలిపివేశారు. ఈ విషయమై డీఈవో రాధాకిషన్ వివరణ కోరగా... మొదటి విడతలో చేపట్టిన పనులకు దాదాపు రూ.10 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు.



ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పిల్లర్లస్థాయిలో నిలిచిన డైనింగ్ హాల్ నిర్మాణ పనులు

బిల్లుల కోసం ధర్నా..

'మన ఊరు- మన బడి' పనుల బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఉదయం పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఎదుట ఎస్ఎంసీ చైర్మన్లు, కాంట్రాక్టర్లు ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా దశరథం, దుర్గసాయిలు, శ్రీనివాస్, లక్ష్మణ్, మాణిక్యం, భూపాల్, కృష్ణ మాట్లాడుతూ.. తాము పనులు చేపట్టి ఏడాది అవుతున్నా బిల్లులు రావడం లేదన్నారు. అప్పులు తెచ్చి పనులు చేశామని వాపోయారు. బిల్లుల రాకపోవడంతో పనులు నిలిపివేయాల్సి వచ్చిందన్నారు. ఈ విషయమై ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు కూడా చేశామన్నారు. దాదాపు రూ. కోటి బిల్లులు రావాల్సి ఉందన్నారు. వడ్డీలు కడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు వారు పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న హెచ్‌ఎం రేఖ వారికి నచ్చచెప్పే ప్రయత్నం చేసినప్పటికీ వినలేదు. డీఈవో వచ్చి చెప్పేంత వరకు కదిలే ప్రస్తకే లేదన్నారు. దాంతో హెచ్‌ఎం స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. ఎంఈవో నీలకంఠం అక్కడి చేరుకొని బిల్లుల విషయం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని, త్వరలో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. హెచ్‌ఎం రేఖ ఫిర్యాదుతో 7 మంది కాంట్రాక్టర్లు, ఎస్ఎంసీ చైర్మన్లపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ నాగరాజు తెలిపారు.

పెండింగ్ బిల్లులు ఇలా (రూ.లక్షల్లో..)

పనులు	పాఠశాలలు	అంచనా వ్యయం	మంజూరు	పెండింగ్
తరగతి గదులు	60	1,916.05	401.18	1,514.87
డైనింగ్ హాల్స్	95	1,345.45	439.79	905.66
తాగునీటి వసతి	308	407.16	167.18	239.98
విద్యుత్ సరఫరా	308	640.16	427.5	212.66
మరుగుదొడ్లు	21	177.91	15	162.91
ప్రహరీ	10	75.46	19.1	56.36
వంట గదులు	13	55.22	9	46.22
మరమ్మతులు	310	1,884.63	866.06	1,018.57

క్రైం కార్నర్

డిజిటల్ అరెస్టంటూ సైబర్ నేరగాళ్ల బెదిరింపులు

● పోలీసుల ప్రమేయంతో బయటపడిన వ్యక్తి

జహీరాబాద్, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి) : సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని మహీంద్రాకాలనీలో నివాసముంటున్న క్రిష్ణ స్థానిక అల్ట్రాకర్మాగారంలో క్వాలిటీ కంట్రోల్ అధికారిగా పనిచేస్తున్నాడు. మంగళవారం ఉదయం ఆయనకు ముంబాయి ఎస్‌బీఐ బ్యాంకు ఉద్యోగినంటూ ఆకాష్ శర్మ అనే వ్యక్తి ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడ్డాడు. 'నీవు డిజిటల్ అరెస్టులో ఉన్నావని, ఎక్కడికి కదలడానికి వీలులేదని, వివరాలు చెప్పేటప్పుడు తమవద్ద ఆర్‌బీఐ అధికారులుంటారని, పూర్తి వివరాలను చెప్పేవరకు ఎక్కడున్నావో అక్కడే ఉండాలని' సైబర్ నేరగాడు క్రిష్ణకు తెలిపారు. అలాగే నీ బ్యాంకు ఖాతా నుంచి ముంబాయిలో రూ.1.68లక్షలు ఫ్రాడ్ జరిగిందని, ఈడీ పోలీసులు మిమ్మల్ని విచారిస్తారని చెప్పి కాల్ కట్ చేశాడు. అనంతరం వాట్సాప్‌కాల్ చేసి ముంబాయి నుంచి ఎస్పీ ప్రదీప్‌ను మాట్లాడుతున్నానంటూ అరగంట పాటు క్రిష్ణను ప్రశ్నిస్తూనే ఉన్నాడు. దీనిపై క్రిష్ణ బార్యకు అనుమానం వచ్చి నీళ్లు తాగి వస్తానని చెప్పి బయటకు వెళ్లి 100 నంబర్‌కు ఫోన్‌చేసి పూర్తిస్థాయి సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించిన పట్టణ ఎస్ఐ కాశీనాథ్ సైబర్‌వారియార్ రషీద్‌తోపాటు ఆయన వెంట సిబ్బందిని మహీంద్రకాలనీలోని క్రిష్ణ ఇంటికి పంపించారు. ఇంట్లో పెద్దగ శబ్దం రావడంతోపాటు, పోలీసులు రావడంతో ధైర్యంతో బాధితుడు ఎదురు ప్రశ్నలు వేయసాగాడు. దీంతో సైబర్‌నేరగాడికి అనుమానం వచ్చి కాల్‌ను కట్‌చేశాడు. పోలీసులు రావడంతో సైబర్ నేరగాడి మోసం నుంచి తప్పించుకున్నట్లైంది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ డిజిటల్ అరెస్టులు, విచారణల పేరుతో వచ్చే నకిలీ ఫోన్‌కాల్స్ వీడియోలను నమ్మొద్దన్నారు. ఏమాత్రం అనుమానం వచ్చిన డయల్ 100కు, జహీరాబాద్ పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఇలాంటి ఘటనలపై ప్రజలు అప్రమత్తంగ ఉండాలని సూచించారు.

సెల్‌టవర్ బ్యాటరీ దొంగల అరెస్ట్

● 23 బ్యాటరీలు, ఫోన్లు, వాహనాలు, నగదు స్వాధీనం

గజ్వేల్, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): సెల్‌టవర్ బ్యాటరీల దొంగలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. దీనికి సబంధించి వివరాలను మంగళవారం గజ్వేల్ ఏసీపీ కె.పురుషోత్తంరెడ్డి వెల్లడించారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా శామీర్‌పేట మండలం లాల్‌గడి మలకపేట గ్రామానికి చెందిన బాదావత్ కృష్ణ(48) ప్రస్తుతం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలోని రాబగంబల బస్తీలో, శామీర్‌పేట మండలం అలియాబాద్ చర్చికాలనీకి చెందిన బానోత్ సతీష్(20) మంచిర్యాల జిల్లా యెల్లక్కపేటలో, మంచిర్యాల జిల్లా నస్పూర్ ఆర్‌కే5 కాలనీకి చెందిన ఇస్లావత్ రమేశ్(36)మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లా అలియాబాద్‌లో, మంచిర్యాల జిల్లా బెల్లంపల్లికి చెందిన లావుడియా శంకర్(39) శామీర్‌పేట మండల కేంద్రంలోని పెద్దమ్మ కాలనీలో నివాసముంటున్నారు. వీరితోపాటు మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా మేడ్చల్‌కు చెందిన దుద్దెడ శంకర్(47), ఓ మైనర్ యువకుడు కలిసి సెల్‌టవర్ల వద్ద బ్యాటరీల చోరీకి పాల్పడుతున్నారు. గజ్వేల్, కుకునూరుపల్లి, ములుగు, మనోహరాబాద్, షామీర్‌పేట, శివంపేట, శంషాబాద్, చేగుంట పోలీస్‌స్టేషన్ల పరిధిలోని పలు సెల్‌టవర్ల బ్యాటరీలను దొంగిలించి తుర్కపల్లి వద్ద దుద్దెడ లింగంకు విక్రయించారు. ఈ కేసుల దర్యాప్తు చేపట్టిన పోలీసులు టెక్నాలజీని ఉపయోగించి నిందితులను అరెస్ట్ చేసి వారి నుంచి 23 సెల్‌టవర్ బ్యాటరీలు, 4 సెల్‌ఫోన్లు, ఓ మోటార్‌సైకిల్, రెండు ఆటోలు, రూ.98వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు ఛేదనలో చాకచక్యంగా వ్యవహరించిన పోలీస్ సిబ్బందిని సిద్దిపేట సీపీ బి.అనురాధ అభినందించారని, త్వరలోనే రివార్డును అందజేయనున్నట్లు తెలిపారు.

చేర్యాలలో ఇద్దరు దొంగలు..



నిందితుల వివరాలు వెల్లడిస్తున్న ఎస్ఐ నీరేశ్

చేర్యాల, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : చేర్యాల మండలం కడవేరుగు గ్రామంలోని కనకదుర్గమాతా ఆలయంలో కొన్ని రోజులక్రితం చోరీకి పాల్పడిన ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ నీరేశ్ తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం విలేకరులకు వివరాలు వెల్లడించారు. పెద్దపల్లి జిల్లా హనుమంతులపేట గ్రామానికి చెందిన త్రిదండిపని అనిల్, పైడి అజయ్ దొంగతనాలు చేయడమే వృత్తిగా అలవర్చుకున్నారు. ఇటీవల మండలంలోని కడవేరుగు కనకదుర్గమాత ఆలయంలో విగ్రహానికి అలంకరించిన ఆభరణాలతో పాటు హుండీని ధ్వంసంచేసి నగదు అపహరించుకుపోయారు. ఈ విషయమై దర్యాప్తు చేపట్టిన పోలీసులు వేలిముద్రల ఆధారంగా నిందితులను గుర్తించి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వారి నుంచి రూ.14వేల నగదు రికవరీ చేశారు. వీరిపై గతంలో పెద్దపల్లి, జగిత్యాలలో కేసులు నమోదయ్యాయి.

ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి



ఘటనా స్థలంలో వడ్ల రమేష్ మృత దేహం

చేగుంట, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : చేగుంట నుంచి స్వగ్రామం వల్లూర్‌కు సైకిల్‌పై వెళ్తున్న వ్యక్తిని ఆర్టీసీ బస్సు ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. నార్సింగి ఎస్సై అహ్మద్ మొహినోద్దీన్, మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం నార్సింగి మండల పరిదిలోని వల్లూర్ గ్రామానికి చెందిన వడ్ల రమేష్ (40) మంగళవారం రాత్రి చేగుంట మండల కేంద్రంలో పనులు ముగించుకుని తన సైకిల్ పై వల్లూర్‌కు వెళ్తున్నాడు. నిజామాబాద్ వైపు నుంచి హైదారాబాద్ వెళ్తున్న నిజామాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ రాజధాని డీలక్స్ బస్సు అతివేగంగా అతడిని ఢీకొట్టడతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య లత, కొడుకు వంశీ ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం రామాయంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

హత్య కేసులో ఐదుగురి అరెస్టు

తూప్రాన్, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): గొడవలో జరిగిన దాడిలో తీవ్ర గాయపడి వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందిన ఘటనలో ఐదుగురి నిందితులను మంగళవారం అరెస్టు చేశారు. ఈ సంఘటన తూప్రాన్ మండలం నర్సంపల్లి శివారులోని మద్దులతండాలో చోటు చేసుకుంది. తూప్రాన్ ఎస్ఐ శివానందం కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. తూప్రాన్ మండలం నర్సంపల్లి శివారులో మద్దులతండాలో సెప్టెంబరు 7న నాగార్జున (36), ధన్‌సింగ్ కుటుంబానికి గొడవ జరిగింది. గొడవలో ధన్‌సింగ్ కుటుంబీకులు చేసిన దాడిలో నాగార్జున గాయపడ్డాడు. 9న ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. తీవ్రంగా గాయపడిన నాగార్జున చికిత్స పొందుతూ నవంబర్ 2న మృతిచెందాడు. ఈ ఘటనలో పోలీసులు హత్య కింద కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. హత్యకు కారణమైన ధన్‌సింగ్, మీనా, హరిలాల్, రమేష్, శోభలను మంగళవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ శివానందం తెలిపారు.

రహదారులపై దుమ్ము ధూళితో ఉక్కిరిబిక్కిరి


కప్పాడ్, రాయికోడ్ గ్రామాల మధ్యన రోడ్డుపై దుమ్ము లేస్తున్న దృశ్యం, కంకర తేలిన రోడ్డు

- రాయికోడ్ మండలంలోని పలు గ్రామాల మధ్య రెండేళ్లుగా కొనసాగుతున్న రోడ్డు పనులు
- వాహనదారులు, ప్రజలకు తప్పని ఇక్కట్లు
- పత్తిపంటపై దుమ్ముతో రంగు మారి గిట్టుబాటు కరువు

రాయికోడ్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): రాయికోడ్, కప్పాడు, సిరూర్, రాయిపల్లి గ్రామాల మధ్యన గల ప్రధానరహదారిపై రెండేళ్ల నుంచి రోడ్డు పనులు కొనసాగుతున్నా, అవి పూర్తి కాక పోవడంతో రోడ్డుపై నిత్యం దుమ్ము, ధూళి లేచి ప్రజలు, వాహనదారులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. రాయికోడ్ మండల పరిధిలోని సిరూర్, రాయిపల్లి మధ్యన ప్రధాన రహదారిపై కాంట్రాక్టర్ నాలుగు కిలో మీటర్ల రోడ్డుపై కంకర డస్ట్ వేయడంతో కంకర తేలి నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆ రోడ్డు గుండా పెద్ద వాహనాలు వెళ్లడంతో రోడ్డుపై దుమ్ము లేచి హోటళ్లు, గృహాల్లోకి దుమ్ము చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్డుకు పక్కనున్న పత్తిపంటపై దుమ్ము పేరుకు పోవడంతో పత్తి పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా కప్పాడ్, రాయికోడ్ గ్రామాల మధ్యన గల ప్రధాన రహదారిపై కూడా కాంట్రాక్టర్ నాలుగు కిలో మీటర్ల మేర కంకర, డస్ట్ వేసి వదిలేయడంతో, ఈదారిపై ప్రయాణించాలంటే నరకయాతన అనుభవించాల్సి వస్తుందని ప్రయాణికులు వాపోతున్నారు. ముందు భారీ వాహనాలు వెళ్లడంతో దుమ్ము లేచి ముందున్న వాహనం కనిపించక, తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ రెండు రోడ్లపై గతంలో అనేక ప్రమాదాలు జరిగినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయని. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆ రోడ్డుపై నిత్యం ట్యాంకర్ల ద్వారా నీటిని చల్లించి దుమ్ము లేవకుండా చూడాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

కేజీబీవీలో సీఆర్‌టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు

సంగారెడ్డి అర్బన్, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి) : కంది మండలం కాశీపూర్ కేజీబీవీలో ఖాళీగా ఉన్న సీఆర్‌టీ గణితం, సీఆర్‌టీ ఫిజికల్ సైన్స్(ఉర్దూ, ఇంగ్లీష్ మీడియం)అతిధి ఉపాధ్యాయులుగా పనిచేయుటకు ముస్లిం మైనారిటీ మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ బి.మీరాబాయి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి అర్హత కలిగిన అభ్యర్థులు రెండు రోజుల్లో కాశీపూర్ కేజీబీవీలో దరఖాస్తులు సమర్పించాలని ఆమె కోరారు.

జిన్నారం కేజీబీవీ పాఠశాలలో తనిఖీ

జిన్నారం, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): జిన్నారం కేజీబీవీ పాఠశాలను డీఈవో వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. మంగళవారం పాఠశాలను తనిఖీ చేసిన డీఈవో విద్యార్థులకు అందిస్తున్న భోజనం, సరుకుల నాణ్యతను పరిశీలించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులతో సమావేశం జరిపి పాఠ్య ప్రణాళిక, పాఠశాల నిర్వాహణపై అడిగి తెలుసుకున్నారు.

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

చిన్న శంకరంపేట్, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): గంజాయి రవాణా చేస్తూ విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు రిమాండ్‌కు తరలించారు. బిహార్ రాష్ట్రానికి చెందిన సూరాజ్ కుమార్ ఓ పరిశ్రమలో పని చేస్తున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు అనంత పద్మనాభ స్వామి గుట్ట వద్ద ఎక్స్‌రోడ్డు సమీపంలో సోమవారం రాత్రి పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి 500 గ్రాముల గంజాయి, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. రామాయంపేట్ సీఐ వెంకటరాజగౌడ్, ఎస్ఐ నారాయణగౌడ్, చేగుంట చైతన్య మీడియా సమావేశంలో నిందితుడి వివరాలను వెల్లడించి రిమాండ్‌కు తరలించారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ.. మరో చోరీ యత్నం

శివ్వంపేట, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని దుండగులు రెండు ఇళ్ల తాళాలు పగులగొట్టి ఒక ఇంట్లో చోరీకి విఫల యత్నం చేయగా మరో ఇంట్లో చీరలు బట్టలతోపాటు సామాన్లు చిందరవందరం చేశారు. ఈ ఘటన గొట్టిముక్ల గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని చిన్న గొట్టిముక్ల గ్రామంలో సోమవారం రాత్రి కొడకంచి శంకర్‌గౌడ్ ఇంటి తాళాలు పగలకొట్టి డోర్లు తెరుచుకోకపోవడంతో విఫల యత్నం చేశారు. గ్రామానికి చెందిన చిన్నపురం వీరమ్మ ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లగా ఇంటికి వేసిన తాళం ధ్వంసం చేసి ఇంట్లో సామానుతో పాటు బట్టలను చిందర వందరం పడేసి వెళ్లారు. ఇంటి యజమాని అందుబాటులో లేకపోవడంతో చోరీ వివరాలు తెలియ రాలేదు. ఈ విషయమై ఎస్ఐ మధుకర్ రెడ్డిని సంప్రదించగా చోరీకి సంబంధించి తమకు ఎలాంటి సమాచారం రాలేదని తెలిపారు. కాగా కొడకంచి శంకర్ గౌడ్ ఇంట్లో రెండోసారి చోరీకి యత్నించడం గమనార్హం.

వరల్డ్ ఎయిడ్స్ డేపై వ్యాసరచన పోటీలు

మెదక్ కల్చరల్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు ఈ పోటీలో మొదటి, రెండో బహుమతి జూనియర్ కళాశాల విద్యార్థులు సాధించారు. కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ కర్త డాక్టర్ శివదాయల్ పాల్గొని మాట్లాడుతూ.. హెచ్ఐవీ వ్యాధికి మందు లేదు నివారణ ఒక్కటే మార్గమని అన్నారు. హెచ్ఐవీ ఉన్నవారు ఏం భయపడాల్సిన అవసరం లేదని వాళ్ళందరికీ ప్రభుత్వం ఉచితంగా ఏఆర్‌టీ మందులు ఇస్తుందని తెలిపారు. అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ నవీన్ మల్కాజి మాట్లాడుతూ హెచ్ఐవీ మందులు జిల్లా ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో డాక్టర్ పార్థసారథి, స్కోప్ ఎన్జీవో ప్రోగ్రాం డైరెక్టర్ ఉప్పలయ్య ఐసీటీసీ సిబ్బంది కే.గోపి వై సుధాకర్, కే.రాజేశ్వర్, ల్యాబ్ టెక్నీషియన్ అంజనేయులు, స్కోప్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

పెద్దచెరువు ముంపు బాధితుల సమస్యలు పరిష్కరిస్తాం


ఎమ్మెల్యే గూడెంమహిపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న పెద్దచెరువు ముంపు బాధితులు

పటాన్‌చెరు, డిసెంబరు, 3(ఆంధ్రజ్యోతి): ఇరిగేషన్ శాఖ అధికారులు చేసిన తప్పిదానికి ఐదువేల మంది కుటుంబాలు నేడు వీధిన పడ్డాయని వారికి న్యాయం చేసేందుకు సహకరించాలని కోరుతూ అమీన్‌పూర్ పెద్దచెరువు ముంపు బాధితుల పక్షాన మంగళవారం జేఏసీ నాయకులు ఎమ్మెల్యే గూడెంమహిపాల్‌రెడ్డికి పటాన్‌చెరులో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఐదువేల మంది బాధితుల ప్లాట్లు నీట మునిగిన తీరును ఎమ్మెల్యేకు వివరించారు. సమస్యలను విన్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మలపాండురంగారెడ్డికి సైతం బాధితులు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ చిరునామాసత్యనారాయణ, సంజయ్‌కుమార్, సత్యమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో వైద్య సేవలపై.. బీజేపీ జిల్లా కమిటీ పరిశీలన


మాట్లాడుతున్న బీజేపీ నాయకులు గడ్డం శ్రీనివాస్, పంజా విజయ్

రామయంపేట, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): రామాయంపేట ప్రభుత్వాసుపత్రిలో రోగులకు సరైన వైద్య సేవలు అందకపోవటంపై బీజేపీ జిల్లా కమిటీ మండిపడింది. ఇక్కడ ఒక్క స్పెషలిస్ట్ కూడా లేక పోవడంపై ఆందోళన వ్యక్తం చేసింది. 'కార్పొరేట్ వసతులున్నా..కానరాని డాక్టర్లు' అనే శీర్షికన ఆదివారం ఆంధ్రజ్యోతి లో ప్రచురితమైన విషయం పాఠకులకు తెలిసిందే. దీనిపై మంగళవారం బీజేపీ జిల్లాధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్‌చార్జి పంజా విజయ్, జిల్లా కమిటీ నేతలు విజిట్ చేశారు. ఆస్పత్రిలోని ఆధునిక పరికరాలైన ఐసీయూ, ఏసీ, ఆక్సిజన్, కొత్త టెక్నాలజీ ఎక్స్‌రే యంత్రాలు చూసి నివ్వెర పోయారు. ఇంతటి మెరుగైన సౌకర్యాలు ఉన్నా రోగులను పరీక్షించే ప్రత్యేక వైద్యులు లేకపోవడంపై విచారం వ్యక్తం చేశారు. ఇకనైనా తక్షణమే వైద్యుల నియామకాలు చేపట్టాలని విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు.లేదంటే వైద్యుల సమస్యపై నిరంతర పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కమిటీ నేతలు నేరుగా జిల్లా కలెక్టర్‌ను కలిసి డాక్టర్ల భర్తీపై విజ్ఞప్తి చేశారు.

చేసిన అభివృద్ధిని చెప్పేందుకే విజయోత్సవాలు

నర్సాపూర్, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఏడాది కాలంలో ప్రజలకు చేసింది చెప్పుకోవడానికే విజయోత్సవాలు నిర్వహిస్తున్నట్టు ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా కో ఆర్డినేటర్ అంజనేయులు పేర్కొన్నారు. మంగళవారం నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవులరాజిరెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సుహాసినిరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి రాజిరెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడారు. ప్రజలలో కాంగ్రెస్‌కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కాంగ్రెస్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు.అనంతరం పట్టణంలోని 5వ వార్డులో పర్యటించి అర్హులైన పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం కృషి చేస్తామన్నారు.

'వాసవి మా ఇల్లు' ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ


విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న టీజీఐఐసీ చైర్ పర్సన్, కలెక్టర్

సంగారెడ్డి రూరల్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్‌లో పేద విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలాజగ్గారెడ్డి, కలెక్టర్ వల్లూరు క్రాంతి పాల్గొని మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు తోపాజి అనంతకిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవాకార్యక్రమాలను అభినందించారు. ఇదే స్ఫూర్తితో సేవాకార్యక్రమాలు ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, సంస్థ ప్రధాన కార్యదర్శి ప్రకాష్, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు విద్యాసాగర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని నిరసన

కోహీర్, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర విద్యాశాఖ పరిధిలో పనిచేస్తున్న సమగ్ర శిక్షణ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రమైన కోహీర్‌లోని ఎంఈవో కార్యాలయం వద్ద మండల సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్షణ ఉద్యోగులు మాట్లాడుతూ ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ప్రతీ నెల 10,000 క్వింటాళ్లు బోర్డర్ క్రాస్

జహీరాబాద్ డివిజన్‌లో యథేచ్ఛగా రేషన్ బియ్యం దందా


అధికారులు పట్టుకున్న రేషన్‌బియ్యం (ఫైల్)


మోపెడ్ వాహనంపై తరలుతున్న బియ్యం

జహీరాబాద్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): జహీరాబాద్ డివిజన్‌లో రేషన్ బియ్యం దందా యథేచ్ఛగా సాగుతున్నది. ప్రతీ నెల 10వేల క్వింటాళ్ల వరకు రేషన్ బియ్యం సరిహద్దులు దాటుతున్నది. మార్కెట్‌లో రేషన్ బియ్యం రూ.15 వరకు విక్రయిస్తున్నారు. ఈ లెక్కన ప్రతీనెల రూ.1.50 కోట్లు విలువచేసే బియ్యం పక్క రాష్ట్రాలకు తరలిపోతున్నది. జహీరాబాద్ డివిజన్‌వ్యాప్తంగా 208 రేషన్‌దుకాణాలు ఉన్నాయి. వీటి పరిధిలోని లబ్ధిదారుల కోసం ప్రతీ నెల 18,300 క్వింటాళ్ల బియ్యాన్ని పౌరసరఫరాల శాఖ సరఫరా చేస్తున్నది. ఇందులో సగానికి పైగా బియ్యం జహీరాబాద్ మీదుగా పొరుగున ఉన్న కర్ణాటక, మహారాష్ట్రలకు తరలిపోతున్నది. గత నెలలో 1,500 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుబడగా కోహీర్ మండలంలోని దిగ్వాల్ గ్రామంలో గల సివిల్‌సప్లయ్ గోదాంలో నిల్వచేశారు.

సరిహద్దులు దాటుతున్నా స్పందన ఏదీ?

రేషన్ బియ్యం జహీరాబాద్ మీదుగా సరిహద్దులు దాటుతున్నా అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. అక్రమ రవాణాకు అడ్డు అదుపు లేకుండాపోయింది. రేషన్‌బియ్యం దొడ్డుగాఉండడం, నూకలు, ఇసుకలు ఉండడంతో వినియోగదారులు బియ్యాన్ని తినడానికి ఇష్టపడడం లేదు. రేషన్ తీసుకోగానే దళారులకు విక్రయిస్తున్నారు. జహీరాబాద్ ప్రాంతంలో దళారులు ఇంటింటికి తిరిగి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తుంటారు. గ్రామాలు, కాలనీల నుంచి తీసుకువచ్చిన బియ్యాన్ని దళారులు జహీరాబాద్ పట్టణంలో ఏజెంట్లకు అమ్ముతుంటారు. బియ్యాన్ని కొనుగోలు చేసిన ఏజెంట్లు బియ్యాన్ని పక్కరాష్ట్రాలకు తరలిస్తుంటారు. ప్రతీ నెల 10వ తేదీ నుంచి 25వ తేదీ వరకు ఈ దందా జోరుగా సాగుతుంది. పట్టణంలో రేషన్ బియ్యం నిల్వల స్థావరాలు పెద్దసంఖ్యలో ఉన్నాయి. కొన్ని సేకరించిన బియ్యాన్ని నారాయణఖేడ్‌కు మోపెడ్లపై తరలిస్తున్నారు.

మహారాష్ట్ర, యూపీలో విక్రయం

వినియోగదారులు చౌకధరల దుకాణాల్లో రూపాయికి కిలో బియ్యాన్ని తీసుకుని దళారులకు రూ. 13 నుండి రూ.18 వరకు విక్రయిస్తారు. కొన్నవారు ఈ బియ్యాన్ని మిల్లులకు తరలించి సన్నబియ్యంగా మార్చి మహారాష్ట్ర, గుజరాత్, యూపీ తదితర ప్రాంతాల్లో విక్రయిస్తుంటారు. జహీరాబాద్ నుంచి రాత్రివేళ్లల్లో భారీ వాహనాల్లో అక్రమ బియ్యాన్ని తరలిస్తుంటారు. మహారాష్ట్ర, గుజరాత్, యూపీ తదితర రాష్ట్రాల్లో దుకాణాల్లో, సంతల్లో విక్రయిస్తుంటారు.

దొరికితేనే దొంగలు

బియ్యం అక్రమ రవాణా అధికారుల కనుసన్నల్లోనే జరుగుతోందనే ఆరోపణలున్నాయి. అధికారులు పనిగట్టుకుని పట్టుకుంటేనే బియ్యం పట్టుబడుతున్నది. కానీ, పట్టుకున్నదానికి కొన్ని రెట్లు సరిహద్దులు దాటుతున్నది. జీఎస్టీ వచ్చిన తరువాత రాష్ట్ర సరిహద్దుల్లో వాణిజ్యపన్నులశాఖ చెక్‌పోస్టులను ఎత్తివేయడం అక్రమార్కులకు వరంలా మారింది. తనిఖీలు చేసేందుకు ప్రత్యేకయంత్రాంగం లేక అక్రమార్కులు రెచ్చిపోతున్నారు.

ప్రభుత్వ విద్యాసంస్థల్లో రాష్ట్రవిద్యాశాఖ కమిషన్ తనిఖీలు


తూప్రాన్ గురుకులంలో స్టాక్‌లు పరిశీలిస్తున్న జ్యోత్స్న

తూప్రాన్/మనోహరాబాద్/చేగుంట/కౌడిపల్లి, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు జ్యోత్స్న పేర్కొన్నారు. మెదక్ జిల్లాలోని పలు గురుకుల పాఠశాలలు, కళాశాలలు, కేజీబీవీలలో మంగళవారం ఆమె తనిఖీలు నిర్వహించారు. తూప్రాన్ పట్టణ శివారులోని అల్లాపూర్ వద్దగల గురుకుల పాఠశాల, కళాశాలను మంగళవారం రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు జ్యోత్స్న తనిఖీ చేశారు. జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధాకిషన్‌తో కలిసి గురుకులానికి విచ్చేసి కిచెన్ షెడ్, కూరగాయలు, సరకులు, రికార్డులను పరిశీలించారు. మనోహరాబాద్ మండలం కూచారంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలోని వంట గదిని పరిశీలించి శుభ్రంగా లేదని, భోజనం సరిగా లేదని ప్రిన్సిపాల్ గౌతమిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చేగుంట ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్పోర్ట్స్ పాఠశాలలోని వంట గది, భోజనశాల, కూరగాయలను, విద్యార్థులకు అందజేస్తున్న ఆహారపదార్థాల నాణ్యతను పరిశీలించారు. అదేవిధంగా కౌడిపల్లి మండలంలో తునికిలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని సకాలంలో విద్యార్థులకు ఇచ్చే విధంగా చూడాలని సిబ్బందిని జ్యోత్స్న ఆదేశించారు.

ఉద్యమానికి ఊపిరులూదిన శ్రీకాంతాచారి


నారాయణఖేడ్‌లో శ్రీకాంతాచారికి కాంగ్రెస్‌నాయకుల నివాళి

పటాన్‌చెరు రూరల్/నారాయణఖేడ్/రామాయంపేట, డిసెంబరు 3: మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన ఆత్మబలిదానంతో ఊపిరులూది ఉద్యమం ఎగిసేలా చేసిన మహనీయుడు శ్రీకాంతాచారి అని పలువురు కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో అమరుడైన శ్రీకాంత్‌చారి వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం చిట్కుల్‌లోని ఎన్ఎంఆర్ క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకుడు నీలం మధు ఆధ్వర్యంలో శ్రీకాంత్ చారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నారాయణఖేడ్ పట్టణంలోని శ్రీకాంతాచారి చౌక్‌లోని ఆయన విగ్రహానికి డీసీసీప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డితో పాటు నాయకులు, విశ్వకర్మ సంఘం బాధ్యులు పూలమాలలు వేసిఘనంగా నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు శ్రీకాంతాచారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మెదక్ జిల్లా రామాయంపేటలోని స్వర్ణకారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ర్యాలీగా మెదక్ చౌరస్తా వద్దకు చేరుకొని శ్రీకాంతాచారి చిత్ర పటానికి నివాళులర్పించారు.

కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

ఘనంగా ప్రజాపాలన విజయోత్సవాలు


మెదక్‌లో కలెక్టర్ సమక్షంలో కార్మికులకు వైద్య పరీక్షలు

మెదక్ మున్సిపాలిటీ/నర్సాపూర్/తూప్రాన్/వెల్దుర్తి, డిసెంబరు 3: ప్రజాపాలన విజయోత్సవాలను పురస్కరించుకుని మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో మంగళవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలు చోట్ల విజయోత్సవ ర్యాలీలు, రాష్ట్రప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించారు. మెదక్ మున్సిపాలిటీలో ప్రజల ఆరోగ్యం కోసం పనిచేస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కార్మికుల కోసం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా సీడీఎంఏ జాయింట్ డైరెక్టర్ సంధ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమెతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వచ్చిన కార్మికులకు రక్తం సేకరించి వివిధ రకాల వైద్యపరీక్షలు చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేపట్టిన సంక్షేమ పథకాలపై వివరించారు. మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ శిబిరంలో పలు వైద్య పరీక్షల కోసం రక్తాన్ని సేకరించారు. కార్యక్రమంలో కమీషనర్ శ్రీనివాస్‌రెడ్డి, వైద్యాధికారులు పాల్గొన్నారు. ప్రతి మహిళ స్వయంసహాయక గ్రూపులకు ప్రభుత్వం ద్వారా వచ్చే ఆర్థిక సహాయంతో స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా ఎదగాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నర్సాపూర్ మున్సిపల్ పరిధిలో ఏడాది ప్రజాపాలన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మహిళా గ్రూపులకు మంజూరైన బ్యాంకు లింకేజీ రుణాలను లబ్దిదారులకు అందచేశారు. వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్తు క్యాంపులో పాల్గొన్నారు. తూప్రాన్ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. తూప్రాన్ మున్సిపల్ చైర్‌పర్సన్ మామిండ్ల జ్యోతికృష్ణ, కమిషనర్ పాతూరి గణేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు నిర్వహించారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. మున్సిపల్ కార్యాలయంలో వైద్య శిబిరం నిర్వహించారు. వెల్దుర్తిలోని శ్రీరాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో క్రీడల పోటీలు నిర్వహించారు.

సంగారెడ్డి జిల్లాలో...

జహీరాబాద్/జిన్నారం, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): ప్రజాప్రభుత్వం ఏర్పడి ఏడాదైన సందర్భంగా జహీబాద్ పట్టణంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ ఉమా మహేశ్వరరావు ఆధ్వర్యంలో పట్టణంలో ప్రధానరహదారిపై ర్యాలీ నిర్వహించారు. . కార్యక్రమంలో మెప్మా, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. బొల్లారం మున్సిపాలిటీలో పాలకవర్గం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. మంగళవారం మున్సిపల్ చైర్ పర్సన్ రోజారాణి, కమిషనర్ మంగతాయారు, కౌన్సిలర్లు మహిళా స్వయం సంఘాలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. నారాయణఖేడ్ పట్టణంలోని పొట్టి శ్రీరాములు చౌక్ తోపాటు పలు ప్రధాన చౌక్‌లో కళాకారులు కళా ప్రదర్శనలిచ్చారు. ఏడాది కాలంలో ప్రభుత్వం అమలు చేసిన వివిధసంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.

దివ్యాంగులను ఆదరించాలి

మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



మెదక్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌రాజ్


సంగారెడ్డిలోని ప్రత్యేక ప్రతిభాంతుల పాఠశాలలో మాట్లాడుతున్న న్యాయాధికారి

మెదక్ అర్బన్/చిన్నశంకరంపేట్/పెద్దశంకరంపేట/నర్సాపూర్/శివ్వంపేట, డిసెంబరు3 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగులు ఎంతో ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్తారని, నిజ జీవితంలో దివ్యాంగులే హీరోలని, వారిని ఆదరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ పేర్కొన్నారు. మంగళవారం మెదక్ స్టేడియంలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. వారికి ఉద్యోగావకాశాలు పెరిగాయని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజావాణి ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సీనియర్ సివిల్ జడ్జి జితేందర్ మాట్లాడుతూ.. జిల్లా న్యాయ సేవా సహకార సంస్థ దివ్యాంగులకు సమాన న్యాయం సమాన అవకాశాలు కల్పించేలా కృషి చేస్తామన్నారు. అనంతరం ఎక్కువ పనిదినాల్లో పని చేసిన దివ్యాంగులైన ఉపాధి కూలీలకు ప్రశంసా పత్రాలతోపాటు శాలువాతో సన్మానించారు. క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మెంచు నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు, దివ్యాంగుల జిల్లా అధ్యక్షులు అశోక్ పాల్గొన్నారు. చిన్నశంకరంపేటలోని ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు వ్యాస రచన పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనబరచిన వారికి ఎంఈవో పుష్పవేణి బహుమతులను అందజేశారు. పెద్ద శంకరంపేటలో మండలస్థాయి దివ్యాంగుల విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహించారు. విజేతలకు ఎంఈవో వెంకటేశం బహుమతులను అందజేశారు. నర్సాపూర్ ఎంఈవో కార్యాలయంలోని ఐఈడీ కేంద్రంలో దివ్యాంగులకు పలు పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో ఎంఈవో తారాసింగ్, కోఆర్డినేటర్ సుధాకర్‌గౌడ్, సీఆర్‌పీ చారి పాల్గొన్నారు. శివ్వంపేట మండలంలోని నవాబ్‌పేట్‌లో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

సంగారెడ్డి జిల్లాలో..

సంగారెడ్డి అర్బన్/సంగారెడ్డి రూరల్/పటాన్‌చెరు/వట్‌పల్లి/పుల్‌కల్/నారాయణఖేడ్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ప్రత్యేక ప్రతిభావంతులైన పిల్లలను ప్రేమగా చూసుకోవాలని న్యాయాధికారి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి రమేష్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. సంగారెడ్డిలోని సబిత ప్రత్యేక ప్రతిభావంతుల పాఠశాలలో మంగళవారం నిర్వహించిన దివ్యాంగుల దినోత్సవంలో వారు వేర్వేరుగా వేడుకల్లో పిల్లలతో కలిసి పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ పిల్లలతో కేక్ కట్ చేయించి వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక ప్రతిభావంతులైన పిల్లల హక్కులకు భంగం కలగకుండా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. పటాన్‌చెరు మండలంలోని జీహెచ్ఎంసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెంమహిపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 17.97లక్షలతో కొనుగోలు చేసిన 225మంది దివ్యాంగులకు ట్రైసైకిళ్లు, వినికిడి యంత్రాలు, వీల్‌చైర్లు, పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మెట్టుకుమార్‌యాదవ్, సింధూఆదర్శరెడ్డి, పుష్పానగేష్‌యాదవ్, జీహెచ్ఎంసీ డిప్యూటి కమిషనర్ సురేష్, తదితరులు పాల్గొన్నారు. వట్‌పల్లి ఉన్నత పాఠశాలతో పాటు అంగన్వాడీ కేంద్రాల్లో దివ్యాంగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సుభాష్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్ షాంటి రెడ్డి, ఎంపీడీవో శశి ప్రభతో కలిసి విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. పుల్‌కల్‌లోని జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి, మిఠాయిలు పంచిపెట్టి, బహుమతులను అందజేశారు. ఎంఈవో శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.నారాయణఖేడ్ శివార్లలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా అటెండర్ ప్రేమ్‌సింగ్‌ను కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరిదేవి ఘనంగా సన్మానించారు.